# దివ్యాంగుల ఆత్మబంధువు కేసీఆర్

- బీఆర్ఎస్ పాలనలో ఆత్మనిబ్బరంతో జీవిస్తున్నరు
- కారుతో పోలిన గుర్తులతో జాగ్రత్త వహించాలి
- జగిత్యాల నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి ఎల్ రమణ
- బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం



జగిత్యాలలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ , చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్, రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డిజడ్పీచైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 1: దివ్యాంగులకు పింఛన్ పెంచి, గల్లా ఎగురవేసుకుని, ఆత్మనిబ్బరంగా జీవించేలా చేసిన సీఎం కేసీఆర్ దివ్యాంగుల పాలిట ఆత్మబంధువని జగిత్యాల నియోజకవర్గ ప్రచార ఇన్‌చార్జి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కొనియాడారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వంద సీట్ల గెలుపులో దివ్యాంగులదే కీలక పాత్ర అని, మరోసారి బీఆర్ఎస్ ఆదరించాలని కోరారు. ఈవీఎంలలో కారు గుర్తును పోలిన ఇతర గుర్తుల విషయంలో జాగ్రత్త వహించాలని, కారు గుర్తును గుర్తుపట్టి ఓటు వేయాలని దివ్యాంగులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్, రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతసురేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు రూ. 4వేల పెన్షన్ అందిస్తున్న ఏకైక సర్కారు కేసీఆర్ ప్రభుత్వమని గుర్తు చేశారు. వచ్చే ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6వేలకు పెంచుతామని ప్రకటించిన దమ్మున్న సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, ₹400కే సిలిండర్ అందిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టామని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని దివ్యాంగులను అభ్యర్థించారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను ఓటు బ్యాంకుగానే చూశాయని, కాని కేసీఆర్ దివ్యాగులను గుర్తించి అండగా నిలిచారని చెప్పారు. ₹500 ఉన్న పింఛన్‌ను ₹1500కు, ఆ తర్వాత అంచెలంచెలుగా నేడు ₹4వేలకు పెంచి ఇస్తున్నాడన్నారు. దివ్యాంగులు ఆత్మగౌరవంగా జీవించేలా చేశారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు లంకదాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అస్గర్ మహ్మద్‌ఖాన్, బీఆర్ఎస్ జిల్లా ముఖ్య సలహాదారు బండి సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి శ్రీధర్, నాయకులు గొడిసెల గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ దేశాయి, నాయకులు సంజీవరావు, సతీశ్‌రాజ్, సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ మాట్లాడేవన్నీ అబద్ధాలే

అందరూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చామని చెబుతారు. కానీ, సేవాగుణం నా రక్తంలోనే ఉన్నది. నేను 30 ఏండ్లు ప్రజలకు సేవ చేసిన తర్వాతే రాజకీయాల్లోకి వచ్చా. రాజకీయాల్లోకి రాకముందే రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, ఐఎంఏ వంటి సంస్థల ఆధ్వర్యంలో సేవలందించా. 77 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీ తెలంగాణ ప్రజలకు చేసింది ఏమీలేదు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.200 పింఛన్ ఇవ్వనోళ్లు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మాత్రం పింఛన్లు పెంచి ఇస్తారా..? కాంగ్రెస్ అధిష్టానం చెప్పకున్నా.. జీవన్ రెడ్డి ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం ఇస్తామంటూ ప్రచారం చేస్తున్నడు. ఆయన జేబులో నుంచి ఇస్తాడా..? 70 ఏండ్లల్లో ఆడబిడ్డల పెండ్లికి పైసా ఇయ్యనోళ్లు.. ఇప్పుడు తులం బంగారమిస్తారా..? కాంగ్రెస్, బీజేపీ మాట్లాడేవన్నీ అబద్ధాలే. వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు. దివ్యాంగులను ఆదుకున్నది కేసీఆరే. పింఛన్ పెంచి ఆత్మగౌరవం కల్పించారు. నియోజకవర్గంలోని ఐదు వేల దివ్యాంగ కుటుంబాలు నన్ను ఆశీర్వదించాలి. మీ అందరికీ అండగా నిలుస్తా

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

### ₹4వేలు ఇస్తున్నం.. ఇంక కాంగ్రెసోళ్లు ఇచ్చేదేంది

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దివ్యాంగులకు ఇప్పటికే పింఛన్ ₹4వేలు అందిస్తున్నం. రానున్న ప్రభుత్వంలో ₹6వేలకు పెంచుతామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ₹4వేల పింఛన్ ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటు. తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల వలె ఉరుకుతున్నాయి. రాష్ట్రంలో దివ్యాంగుల జీవితాలను మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే. జగిత్యాల నియోజకవర్గంలోని 20వేల ఓట్లు కారు గుర్తుకు గుద్ది కాంగ్రెస్, బీజేపీ నాయకుల కండ్లు బైర్లు కమ్మేలా డాక్టర్ సంజయ్‌కుమార్‌ను గెలిపించాలి.

- వాసుదేవారెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్

## చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో చేరికలు

కథలాపూర్, నవంబర్ 1: చింతకుంట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం సభ్యులతోపాటు మరికొందరు బుధవారం వేములవాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ నాగం భూమయ్య ఆధ్వర్యంలో సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి చల్మెడ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను గెలిపించుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు మారుపాక బక్కయ్య, శ్రీకాం త్, గంగాధర్, సతీశ్, నర్సయ్య, గట్ల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ

## చల్మెడకు అంబేద్కర్ సంఘ మద్దతు



వేములవాడలో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ కు మద్దతు తెలిపే తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న రంగాపూర్ అంబేద్కర్ మాదిగ కుల సంఘ సభ్యులు

మేడిపల్లి, నవంబర్ 1: భీమారం మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ మాదిగ కుల సంఘ సభ్యులు లక్ష్మీనరసింహారావును కలిసి బీఆరెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాదిగ కుల సంఘ సభ్యులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్‌కుమార్, దళిత సంఘ నాయకుడు బంగారు దీపక్, సంఘ సభ్యులు ప్రసాద్, కుమారస్వామి, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు అంతర్గాం విద్యార్థులు

జగిత్యాల రూరల్, నవంబర్ 1: జగిత్యాలలో జరిగిన సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీల్లో అంతర్గాం పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. అత్యంత ప్రతిభ చూపి నవంబర్ 4, 5వ తేదీల్లో హైదరాబాద్‌లోని మియాపూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీలకు శివరాత్రి శరణ్య, ఎనుగంటి కీర్తన, అల్లెపు రిషి ఎంపికయ్యారని పాఠశాల పీఈటీ కందుకూరి అజయ్ బాబు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య, గ్రామ సర్పంచ్ బీ నారాయణ, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

### రామన్నపేటలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్యాల, నవంబర్ 1: రామన్నపేట గ్రామంలో సివిల్ సప్లయ్ అధికారులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో వెంకటేశ్వర్‌రావు, డీఆర్‌డీఏ నరేశ్ మాట్లాడుతూ, రైతులు వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కి రూ.2203, కామన్‌గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2183 మద్దతు ధరను చెల్లిస్తున్నదన్నారు. కేంద్ర నిర్వాహకులకు సైతం వరుస క్రమంలో రైతుల ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం చిన్న రాజయ్య, డీటీసీఎస్ రాకేశ్, వరప్రసాద్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, సీసీలు గంగరాజం, కృష్ణమోహన్, వీవోఏలు పుష్పలత, లహరి, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

VEHICLE FOR SALE

★Maruthi Baleno, Petrol 2019 Model Veh No.TS02FC5566 Contact For: Indusind Bank Cell: 9959345748
NTK-316677

BUSINESS OFFER

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

CHANGE OF NAME

★I, MANIPALA RAMULU, R/o. 5-107/5/3, Madhura Nagar, Gangadhara, Karimnagar, TS. Changed My Name as MANUPALA RAMU, S/o. Manupala Brahma Chary.
NT-320792

★I, KUMMARI BABAYI, D/o. Yellaiah, R/o. 2-4-161, Ambedkar Nagar, Vemulawada, Rajanna Sircilla, TS, have Changed My Name as ADELLI BABAI, W/o. Adelli Parsharam.
NT-320792

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194